ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.08.2024 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ప్రజా ప్రతినిధులతో పాటు అధికారుల భాగస్వామ్యం ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
2. విదేశాలకు దీటుగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని టూరిజం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.
3. రెండు లక్షల రూపాయల కంటే ఎక్కువ వ్యవసాయ రుణం ఉన్న రైతుల రుణ మాఫీకి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం ప్రత్యేక షెడ్యూలును ప్రకటిస్తుందని వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తెలిపారు.
4. అక్రమ భూకబ్జాలు దందా అరికట్టడంలో అన్నీ రాష్ట్రాల్లో కంటే తెలంగాణ రాష్ట్రమే ముందున్నట్లు డీజీపీ జితేందర్ తెలిపారు.

KMM PONGULETI

ప్రజలకు సేవ చేయాలన్నా, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలన్న, మెరుగైన సేవలు అందించాలన్నా ప్రజా ప్రతినిధులతో పాటు అధికారుల భాగస్వామ్యం ఉండాలని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ రోజు ఆయన ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో భక్తరామదాసు ధ్యానమందిరం ఆవరణలో నిర్మించిన ఆడిటోరియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...... క్షేత్రస్థాయిలో ఉద్యోగులు, వైద్యులు, మండలస్థాయి అధికారులు స్థానికంగా ఉండి విధులు నిర్వర్తించినప్పుడే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఎంతో ఖ్యాతి గడిచిన భక్త రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి తో పాటు ఇక్కడి బౌద్ధ స్తూపం కూడా అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేయడం కూడా జరిగిందని మంత్రి చెప్పారు.

PTC KMM

JOOPALLY ON TOURISUM

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని విదేశాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. ఈ రోజు మంత్రి మహబూబ్ నగర్ జిల్లా దొడ్డలోని పల్లి లో ..... అతి పురాతనమైన "పిల్ల మర్రి" చిల్డ్రన్స్ పార్క్ ను శాసన సభ్యుడు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రంలో టూరిజం తో పాటు అన్ని రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. తూర్పు మధ్య ఆసియా దేశాలకి మించిన పర్యాటక ప్రాంతాలు రాష్ట్రంలో ఉన్నాయని వాటన్నిటిని అభివృద్ధి పరిచి.... విస్తృత ప్రచారం కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 150 కిలోమీటర్ల నిడివి గల కృష్ణానది ఉందని..... కృష్ణ బ్యాక్ వాటర్ లో వాటర్ స్పోర్ట్స్, బోటింగ్ సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కృష్ణారావు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి తక్షణమే 5 కోట్ల రూపాయలను ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

STRINGER MBNR

CM REVIEW ON RRR

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సచివాలయంలో రీజనల్ రింగ్ రోడ్డు అంశంపై ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. ఈ సమీక్షకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

MSM/JD NEWS

HYDRA HC PITEETION

జన్వాడలోని ఫామ్ హౌస్ కూల్చోద్దంటూ బీఆర్ఎస్ నేత ప్రదీప్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైడ్రా పరిధిలో ఉన్న అనధికార కట్టడాలను గత కొన్ని రోజులుగా అధికారులు కూల్చి వేస్తున్ననేపధ్యంలో ప్రదీప్ రెడ్డి ఈ పిటీషన్ దాఖలు చేశారు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్ టీఎల్ పరిధిలో ఉండడంతో ఫామ్ హౌస్ ను హైడ్రా కూల్చకుండా స్టే ఇవ్వాలని హైకోర్ట్ లో ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు.

DESK

SEETTAKKA SERP MOU

పేదల జీవితాల్లో మార్పు తేవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. పేదరికాన్ని రూపుమాపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం తమ ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో పాలుపంచుకోవాలని స్వచ్చంద సంస్థలకు ఆమె పిలుపునిచ్చారు. సచివాలయంలో నిన్న మంత్రి సమక్షంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ --సెర్ప్---, అంతర్జాతీయ సంస్థ బ్రాక్ ఇంటర్నేషనల్లు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

DESK

KISHAN REDDY

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కేంద్ర బొగ్గు గనులు శాఖమంత్రి కిషన్ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు. అంతకు ముందు ఆయన సనత్ నగర్ నియోజక వర్గంలోని బన్సీలాల్ పేట.... పద్మారావు నగర్ పార్క్ లోనూ... సికింద్రాబాద్ మెట్టుగూడ పార్క్ లో

ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను ప్రారంభించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మంచి జీవన విధానాన్ని అలవాటు చేసుకువాలని...ఈ కారణంగానే డాక్టర్లు వాకింగ్, వ్యాయామం చెయ్యాలని చెబుతున్నారని ఆయన అన్నారు.

ఎడిటర్

WP SCHEDULE SOUND BYTE

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో గర్భిణీల,శిశువులకు పౌష్టిక ఆహారం అందించి తద్వారా మరణాల రేటును తగ్గించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయ చెప్పారు. ఈ రోజు ఆమె ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

(సౌండ్ బైట్ : జయ,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ,నారాయణపేట జిల్లా)

PTC WNP

RUNA MAFEE

రెండు లక్షల రూపాయల కంటే ఎక్కువ వ్యవసాయ రుణం ఉన్న రైతులకు మాఫీకి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం ప్రత్యేక షెడ్యూలును ప్రకటిస్తుందని వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తెలిపారు. రైతువేదికల్లోని రైతులతో ఆయన నిన్న జరిపిన వీడియో కాన్ఫరెన్స్ లో ఈ విషయం వెల్లడించారు. కుటుంబ సమూహానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి త్వరలోనే విధివిధానాలు ప్రభుత్వం జారీ చేస్తుందని ఆయన చెప్పారు. అర్హత ఉండి, ఇంకా సొమ్ము జమ కాని రైతుల సమస్యల పరిష్కారం కోసం మండలాల్లో ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నామని రఘునందన రావు వివరించారు. రైతులు తమ ఫిర్యాదులను ఆయా మండలాల్లోని నోడల్ అధికారికి సమర్పించాలి అని ఆయన తెలిపారు.

DESK

DGP PRESS MEET

అక్రమ భూకబ్జా దందా అరికట్టడంలో తెలంగాణ రాష్ట్రం ముందున్నట్లు రాష్ట్ర పోలీసు డీజీపీ జితేందర్ తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు నిరంతరం కృషి

చేస్తున్నారని, ప్రజలు క్షేమమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ ముందుకు సాగుతుందని ఆయన నిన్న కరీంనగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఇసుక రవాణా, సైబర్ నేరాలు, డ్రగ్స్ కంట్రోల్ గంజాయి అక్రమ రవాణా, సరఫరాపై నిరంతర నిఘా ఉన్నట్లు ఆయన తెలిపారు.

PTC KRMNR

NLG TRAMA CARE CENTER

హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి పై నల్ల గొండ జిల్లా కట్టంగూరు మండలం వామనగుండ్ల శివారులో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. 65 వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు అత్యవసర సేవలు అందించేందుకు ఆ ప్రాంతంలో ఎమర్జెన్సీ ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

PTC NLG

KALESWARAM COMMISSION

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈరోజు నుంచి బహిరంగ విచారణ ప్రారంభమైంది. ఇప్పటి వరకు అఫిడవిట్లు దాఖలు చేసిన అధికారులను..... అందులోని అంశాల ఆధారంగా కమీషన్ వారిని ప్రశ్నిస్తుంది. కాళేశ్వరం ఆనకట్టల అంశాలపై రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఇప్పటికే విచారణ చేసిన నేపథ్యంలో అందుకు సంబంధించిన మధ్యంతర నివేదికనూ ఇవ్వాలని కమిషన్ ఆదేశించింది. కాగా....ఇప్పటి వరకు 57 మంది అఫిడవిట్లు దాఖలు చేయగా ఇవాళ మొదటి రోజు నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్గా సుదీర్ఘ కాలం పనిచేసిన మురళీధర్ ను కమిషన్ విచారిస్తుంది.

DESK